

కె.ఎన్.మూర్తి

శరీరాన్ని అమ్ముకునేవారికీ
లోపలొక మనసుంటుంది.
దాని ఘోష అర్థం చేసుకునే
ప్రయత్నం బహుశా
ఎవ్వరూ చేయరేమో!

# సెక్స్‌వర్కర్లు చెప్పిన కథలు

# మా నాన్న పెద్ద వెధవ !

'మా నాన్న పెద్ద వెధవ, బ్రోకర్' ఇలా అంటున్నా అని ఆశ్చర్యపోకండి.
నన్ను చిన్నప్పుడే రెండు వందల రూపాయలకు అమ్మేశాడు.
మంచోళ్ళకు అమ్మితే తిట్టేదాన్ని కాదు.
ఒక తాగుబోతుకి, అమ్మాయిలతో వ్యాపారం చేసేవాడికి అమ్మేశాడు.
ఆ వెధవ నన్ను 12 ఏళ్ళ వయసులోనే వ్యభిచారంలోకి దించాడు.
నా పేరు అమల. మా అమ్మ పేరు మాణిక్యం. నాన్న పేరు రత్నం.
నాన్న ఏ పని చేసేవాడు కాదు. ఎప్పుడు తాగడమే ఆయన పని.
ఉన్న ఆస్తి అంతా తాగుడుకే తగలేసాడు. దీంతో అమ్మ కూలిపనులకు వెళ్ళేది.
అక్కడే మరొకతనితో ఆమెకి పరిచయం ఏర్పడింది.
మా ఇంటికి నాలుగిళ్ళ అవతల అతగాడి ఇల్లు.
నాన్న తాగి పడుంటే తాను రాత్రిళ్ళు అతగాడింటికి వెళ్ళేది.
ఈ విషయం ఆ నోటా ఈ నోటా పడి నాన్నకు తెలిసిపోయింది.
ఆరోజు నాన్న తాగొచ్చి అమ్మపై యుద్ధానికి దిగాడు.
వాడితో అక్రమ సంబంధం పెట్టుకుంటావా అని జుట్టు పట్టుకొని కొట్టాడు.
అమ్మ కూడా ఎదురు తిరిగింది.
ఇద్దరు చెడామడా తిట్టుకొని రోడ్డెక్కారు.
ఆ మరుసటి రోజే అమ్మ మాయమై పోయింది.
అమ్మ అతగాడితో లేచిపోయిందని పక్కింటి అవ్వ చెప్పింది.
లేచిపోవడం అంటే ఏమిటో అప్పట్లో నాకు అర్థం కాలేదు.
నాన్నపై అలిగి వెళ్లిందని అనుకున్నా.
నెల, రెండు నెలలు గడచిపోయినా అమ్మ రాలేదు.
నాన్న ఏదైనా తెస్తే తినడం, లేదంటే అవ్వ వాళ్ళింటికెళ్ళి వాళ్ళ పిల్లలతో ఆడుకుండే దాన్ని.
అవ్వ తనతో పాటు గుడి దగ్గరకు తీసుకువెళ్ళేది. భక్తులను చూపించి డబ్బులు అడగమనేది.
ఆ వచ్చిన డబ్బులతో నాకు తిండిపెట్టేది. ఒకరోజు నాన్నతో ఎవరో ఒకతను ఇంటికొచ్చాడు.
ఇద్దరూ బాగా తాగివున్నారు. నన్ను చూసి "ఈ పిల్ల ఎవరు రత్నం" అడిగాడు అతను నా బుగ్గలు

# ఆటబొమ్మ

నా చిన్నతనంలోనే అమ్మ నాన్న చనిపోయారు.

మేనమామ ఇంట్లో పెరిగాను. మేనమామ ఆయన భార్య ఇద్దరు ఉద్యోగులే.

అత్త ఇంటిపని అంతగా చేసేది కాదు. ఆ ఇంటికి పదమూడేళ్ళ వయసులో వచ్చాను.

నేను పేరుకే రాణిని కానీ, నిజానికి పనిమనిషి కంటే ఘోరం నా పరిస్థితి.

నేను ఆ ఇంటికి రాగానే పనిమనిషిని మాన్పించేసారు.

ఇంటిపని, వంటపని అంతా చేయాలి. ఆ ఇంటికొచ్చిన ఏడాదికే పెద్దమనిషిని అయ్యాను.

అప్పటి నుంచే మేనమామ కన్ను నాపై పడింది.

అత్త ఇంట్లో లేనపుడు నా వెనుకనే తిరిగేవాడు మేనమామ.

అదంటూ ఇదంటూ ఏదో ఒక విధంగా నన్ను తాకటానికి ప్రయత్నం చేసేవాడు.

ఆ మొగుడు పెళ్ళాలు ఇంట్లో లేనపుడు చిన్నమామ కూడా అదే పని చేసేవాడు.

ఇక ఆ ముగ్గురు లేనపుడు మామ కొడుకు అజయ్ కూడా నా వెంటపడేవాడు.

ఒక్కోసారి అయితే అకస్మాత్తుగా వచ్చి వాటేసుకునేవాడు.

బుగ్గలపై ముద్దు పెట్టుకొనేవాడు. “బావ వద్దు” అంటే వినిపించుకునేవాడు కాదు.

ఆ ముగ్గురూ నా చుట్టూ ఎందుకు తిరుగుతున్నారో మొదట్లో అర్థం కాకపోయినా తర్వాత అర్థమైంది.

అప్పటినుంచి జాగ్రత్తగా మసలుకునేదాన్ని.

ఒక రోజు అత్త, మామ, అజయ్‌లు పెళ్లికెళ్ళారు. ఇంట్లో ఒక్కదాన్నే ఉన్నాను.

చిన్న మామ మధ్యాన్నం భోజనానికి వచ్చాడు. మామయ్య అన్నం పెట్టమంటావా? అడిగేను.

“కాసేపాగి తింటాలే ఇటురా” అన్నాడు. “ఏంటి ?” అంటూ వెళ్ళాను.

ఒక్కసారిగా గట్టిగా పట్టుకొని దగ్గరకు లాక్కున్నాడు. రెండు చేతులతో చుట్టేసాడు.

అతను అలా చేయగానే బిత్తరపోయాను. అతను ఉడుములాగా చుట్టుకోవడంతో ఊపిరాడక ఉక్కిరి బిక్కిరి అయ్యాను.

మావయ్య వద్దు అనే లోగానే అతను నోట్లో నోరు పెట్టేసాడు, పెదాలు కొరికి వదిలాడు.

“నువ్వు నాకు కావాలి, నువ్వేమి చెప్పినా వినను” అంటూ అలాగే ఎత్తుకెళ్ళి పడక గదిలో మంచం పై పడేసాడు.

ఆపై మృగంలా మారిపోయాడు. ఎంత మొత్తుకున్నా, ప్రాధేయపడినా ఫలితం లేకపోయింది.

మరో మార్గం లేక ఎదురు తిరిగాను. అయితే అతని బలం ముందు నిస్సహాయరాలిగా మిగిలిపోయాను.

# విష వలయం

నా భర్త నన్ను వదిలేసి మరో ఆడదానితో లేచిపోయాడు.
దాంతో కుటుంబానికి మగ దిక్కు లేకుండా పోయింది.
నాలుగిళ్ళల్లో పాచిపని చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నా.
ఒక్కతే ఆడపిల్ల. నాకు తోడబుట్టిన అన్నలు ఉన్నారు కానీ ఏనాడు సహాయపడలేదు.
భర్తలేని ఆడదాన్ని కావడంతో చాలామంది నన్ను లొంగదీసుకోవాలని ప్రయత్నించారు.
నా పేరు ముంతాజ్.
పక్క ఇంట్లో ఉన్న ఖాసిం అయితే చీటికిమాటికి వచ్చి పలకరించేవాడు.
ఏదేదో మాట్లాడి వెళ్ళేవాడు. చాలాకాలం లొంగకుండా తప్పించుకు తిరిగేను.
ఒకసారి పిల్లకు జ్వరం తగిలింది. చేతిలో చిల్లిగవ్వ లేదు...
ఖాసింని అప్పు అడిగాను. వెంటనే డబ్బులు ఇచ్చాడు.
ఈ పరిస్థితుల్లోనే ఖాసిం ఒక రోజు ఇంటికొచ్చాడు.
"ఎన్నాళ్ళు ఇలా కష్టాలు పడతావ్..
నువ్ వూ అను చాలు నిన్ను, నీపిల్లను పువ్వుల్లో పెట్టి చూసుకుంటా" అన్నాడు.
నేను ఏం మాట్లాడలేదు. "ఇక్కడి నుంచి వెళ్లి వేరేచోట కాపురం పెడదాం" అన్నాడు.
ఆలోచనలోపడ్డాను. ఒంటరి బతుకు కష్టమనిపిస్తోంది.
మగతోడు లేకపోతే అందరూ కాటేయాలని చూసేవారే.
ఖాసిం మాటల వైపు మనసు మొగ్గు చూపుతోంది.
అతగాడికి నలభై ఏళ్ళు ఉంటాయేమో.
పిల్లతో కష్టాలు పడుతూ ఎన్నాళ్ళు ఇలా?
వారం రోజుల తర్వాత పక్క వూర్లో చిన్న ఇల్లు అద్దెకు తీసుకుని కాపురం పెట్టాం.
ఒక ఏడాది పాటు బాగానే చూసుకున్నాడు.
అయితే రంకు.. బొంకు ఎంతో కాలం రహస్యంగా ఉండవు.
ఎలా తెలిసిందో ఏమో? ఒక రోజు ఖాసిం పెళ్ళాం వచ్చి గొడవచేసి వెళ్ళింది.
మర్నాడు జరిగిన విషయం ఖాసింకి చెప్పాను.
"దాని మొహం, దాని సంగతి నేను చూసుకుంటాలే" అన్నాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sex+Workerlu+Cheppina+Kathalu**

* * *